క్లుప్తంగా

మెప్మా ఉద్యోగికి ఉత్తమ పురస్కారం



మంత్రి పెద్దిరెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న అబ్దుల్లా

రాయదుర్గంటౌన్‌: పట్టణంలోని మున్సిపల్‌ కార్యాలయంలోని మెప్మా కంప్యూటర్‌ ఆపరేటర్‌ అబ్దుల్లా మంత్రి పెద్దిరెడ్డి చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డు, ప్రశంసాపత్రం జిల్లా కేంద్రంలో అందుకున్నాడు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా శ్వేతపద్మిని



అవార్డు అందుకుంటున్న కలుగోడు పంచాయతీ కార్యదర్శి శ్వేతపద్మిని

గుమ్మఘట్ట: కలుగోడు కార్యదర్శి ఆర్‌.శ్వేతపద్మిని ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా, మల్లికార్జున ఉత్తమ టెక్నికల్‌ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. వీరు మంగళవారం అనంతపురంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్‌ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్‌ గౌతమి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఉత్తమ డీఎల్‌డీఓగా శంకర్‌



ఉత్తమ అవార్డు అందుకుంటున్న డీఎల్‌డీఓ శంకర్‌

రాయదుర్గం: కళ్యాణదుర్గం డివిజన్‌ డీఎల్‌డీఓగా విధులు నిర్వహిస్తున్న శంకర్‌ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం విజయవాడలో జీఎస్‌డబ్ల్యూఎస్‌ స్టేట్‌ డైరెక్టర్‌ శ్రీలక్ష్మి చేతులు మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన పోలీసులు, స్థానికులు



వృద్ధుడు వెంకటస్వామిని కాపాడి కౌన్సెలింగ్‌ ఇస్తున్న పోలీసులు

ఉరవకొండ: మండల పరిధిలోని పెన్నహోబిలం సమీపంలోని తుంగభద్ర కాలువలోకి దూకి వృద్ధుడు నేసే వెంకటస్వామి ఆత్మహత్యకు యత్నించారు. అయితే స్థానికులు అతన్ని కాపాడేయత్నం చేశారు. పోలీసు అవుట్‌ పోస్టుకు సమాచారం ఇవ్వగా ఎస్‌ఐ వెంకటస్వామి, కానిస్టేబుళ్లు కులశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌, రవికుమార్‌ అక్కడికి చేరుకొని నీటిలో కొట్టుకుపోతున్న వృద్ధుడిని కాపాడారు. ఎస్‌ఐ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని నేసే వెంకటస్వామికి ఇద్దరు కుమారులున్నారని, వారిద్దరూ తండ్రిని తమ వద్ద ఉంచుకోవడానికి ఇష్టపడలేదన్నారు. ఈ నేపథ్యంలో వెంకటస్వామి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. వృద్ధుడికి కౌన్సెలింగ్‌ ఇచ్చి ఉరవకొండలోని వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రమం కల్పిస్తామన్నారు.

పట్టణాభివృద్ధికి పెద్దపీట



కల్వర్టును పరిశీలిస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ శిల్ప, కమిషనర్‌ దివాకర్‌రెడ్డి

రాయదుర్గంటౌన్‌: సంక్షేమ పథకాల అమలులో పాటు పట్టణాభివృద్ధికి వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రాజీవ్‌గాంధీ కాలనీకి వెళ్లే రహదారిలో వేస్తున్న కల్వర్టును కమిషనర్‌ దివాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యతగా జరగాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ శారదమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌ పొరాళ్ల శివకుమార్‌, గంగాధర్‌, కాంట్రాక్టర్‌ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

274 మందికి దుస్తుల పంపిణీ

రాయదుర్గం రూరల్‌: మండలంలోని వేపరాల గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 274 మంది విద్యార్థులకు ద్వారకామయి కన్‌స్ట్రక్షన్‌ అధినేత మదన్‌ మోహన్‌ రెడ్డి మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. డీఎంసీ మేనేజర్‌ రఫీక్‌ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌ నసీమా, రహిమాన్‌, నాగేంద్ర, రామన్న, పాఠశాల అధ్యాపక బృందం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు



కళ్యాణదుర్గం: జాతీయ జెండా అలంకరణలో వాసవీ మాత



రాయదుర్గం: సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానిస్తున్న ప్రభుత్వ విప్‌ కాపు రామచంద్రారెడ్డి



కోర్టులో జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్‌ జడ్జి సుభాన్‌

రాయదుర్గంటౌన్‌: పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మదరసాల్లో మంగళవారం స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి. పట్టణంలోని జూనియర్‌ సివిల్‌ జడ్జి కోర్టులో ఇన్‌చార్జ్‌ జడ్జి బి.సుభాన్‌ జాతీయ జెండా ఎగువేశారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్‌ కళాశాల, ప్రభుత్వాస్పత్రుల్లో జెండా ఎగురవేశారు. డాక్టర్‌ మాధవి, జూనియర్‌ కాలేజీ ప్రిన్సిపాళ్లు వీరేష్‌, జ్ఞానేశ్వర్‌, హెచ్‌ఎం జయప్రద, కేజీబీవీ ఎస్‌ఓ వెంకటలక్ష్మి జెండా ఎగురవేశారు. జామియా అన్వారుల్‌ ఉలుమ్‌ మదరసా కమిటీ ఉపాధ్యక్షుడు జిలాన్‌ జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్‌ ముఫ్తి నూర్‌ మహమ్మద్‌, ముస్లింలు, మసీదు యూత్‌ ఆర్గనైజేషన్‌ అధ్యక్షుడు రఫీక్‌ అహ్మద్‌ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్‌ : ఎందరో మహనీయుల త్యాగ ఫలమే స్వాతంత్య్రమని ప్రభుత్వ విప్‌ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ విద్యావతితో కలిసి విప్‌ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు హొన్నే మల్లికార్జున, మహేష్‌ ,తహసీల్దార్‌ మారుతి, అర్బన్‌ సీఐ లక్ష్మణ్ణ,డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌ రఘురామమూర్తి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఎంపీడీఓ కొండయ్య, ఏఓ చిక్కన్న, ఎంఈఓ వెంకటరమేష్‌, గ్రామ సర్పంచ్‌ దురుగమ్మ, పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా పండుగ నిర్వహించారు.

డి హీరేహాళ్‌(రాయదుర్గం): డీహీరేహాళ్‌ మండల వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనబాను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్‌ రాళ్ల తిమ్మారెడ్డి జెండా ఎగురవేసి వందనం చేశారు.

కణేకల్లు: మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్‌ రజాక్‌వలీ, ఎంపీపీ హెచ్‌.సంధ్య, ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, సెబ్‌ సీఐ గోపీకృష్ణ, కణేకల్లు పీఏసీఎస్‌లో అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, ఆదర్శభారతి రైతు సేవా సహకార సంఘంలో అధ్యక్షుడు కె.ప్రకాష్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

కళ్యాణదుర్గం రూరల్‌: మండలవ్యాప్తంగా మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున పల్లిలో టెన్త్‌లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.2,500 ఉపాధ్యాయులు భ్రమరాంబ అందజేశారు. విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఎంపీడీఓ సాలమాన్‌, ఎంపీపీ మారుతమ్మ, జెడ్పీటీసీ బోమ్మన్న, సర్పంచ్‌ చంద్రనాయక్‌ జేసీఎస్‌ కన్వీనర్‌ ఆంజినేయులు, నాయకులు గోపాల్‌, మంజు, కిరిటి, ఎర్రిస్వామి, డీలర్‌ నారాయణ పాల్గొన్నారు. వర్లి గ్రామంలో పూర్వపు విద్యార్థి పచ్చ పెద్దన్న సుమారు రూ.10 వేలు విలువ చేసే వస్తువులను పాఠశాలకు అందించినట్లు హెచ్‌ఎం చిన్నరాజు తెలిపారు. బోరంపల్లి, శీబావి చెక్‌డ్యాంల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచు శోభారాణి, వాటర్‌షెడ్‌ కమిటీ చైర్మన్‌ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తిప్పమ్మ, జేఏఈ శ్రీరాములు, టీఏలు శేషు, ఈరన్న, కార్యదర్శి అనిల్‌, ఏపీఓ ఓబిరెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ బాలకిషన్‌, మండలపరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ కార్యాలయంలో సింగిల్‌ విండో అధ్యక్షుడు రామాంజినేయులు, పోలీస్‌ స్టేషన్‌ లో ఎస్‌ఐ పరుశురాముడులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీడీఓ దాసానాయక్‌ , డాక్టర్‌ రాజేష్‌ కుమార్‌ , వైస్‌ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్‌, డీటీ శ్రీనాథ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: 77వ స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బి.శ్రీనివాసులు, పట్టణ స్టేషన్‌లో సీఐ తేజమూర్తి, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, హౌసింగ్‌ కార్యాలయంలో ఏఈ రామ్మోహన్‌, మార్కెట్‌ యార్డులో చైర్‌ పర్సన్‌ తిమ్మరాజమ్మ, మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ మారుతమ్మ జాతీయ జెండా ఎగురవేశారు. ఐసీడీఎస్‌ కార్యాలయంలో సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ముద్దినాయనపల్లి పీహెచ్‌సీలో జెడ్పీటీసీ బొమ్మన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వివేకానంద పబ్లిక్‌ పాఠశాల ఆధ్వర్యంలో చిన్నారులు తెలుగుతల్లి, శ్రీ వివేకానంద, సుభాష్‌చంద్రబోస్‌, అల్లూరి సీతారామరాజు, ఆర్మీ వంటి వేషధారణతో చేసిన ర్యాలీ ఆకట్టుకుంది.

శెట్టూరు: మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీదేవి, తహసీల్దార్‌ కార్యాలయంలో డీటీ మహేశ్వరరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ యువరాజ్‌ జెండా ఎగరవేసి వందనం చేశారు. శెట్టూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు చేసి అలరించాయి. కార్యక్రమాల్లో వైస్‌ ఎంపీపీ చెవుల కిష్టప్ప, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్‌ సోమనాథ రెడ్డి, నాయకులు హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్‌, డాక్టర్‌ వేణుకార్తికేయ, ప్రిన్సిపాల్‌ గాయత్రి, హెచ్‌ఎం ఫిరోజ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఉరవకొండ పట్టణంలోని ఫస్ట్‌క్లాస్‌ మేజిస్ట్రేట్‌ కోర్టు ప్రాంగణంలో మేజిస్ట్రేట్‌ మంజుల జెండా ఎగరేశారు. తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ హరిప్రసాద్‌, మేజర్‌ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ లలితమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, ఉరవకొండ రూరల్‌, అర్బన్‌ పోలీస్‌స్టేషన్‌లలో రూరల్‌ సీఐ శేఖర్‌, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆ పార్టీ యువజన విభాగం జోనల్‌ చైర్మన్‌ వై.ప్రణయ్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నారాయణరెడ్డి, తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ శేషారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డిలతో కలిసి ఎంపీపీ పెద్దన్న జాతీయ జెండాను ఎగురవేశారు. బెళుగుప్ప సహకార సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు శివలింగప్ప, మండల అగ్రిబోర్డు అధ్యక్షులు శ్రీనివాస్‌, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు పాటిల్‌ నాగిరెడ్డి బోర్డు డైరెక్టర్లు రైతులతో కలసి జాతీయ జెండాను అధ్యక్షులు ఎగురవేశారు.

విడపనకల్లు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు చేతుల మీదుగా జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దారు ఈరమ్మ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలితతో కలిసి ఎంపీపీ రమావత్‌దేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ అనిల్‌కుమార్‌, కెవీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం స్వర్ణలతతో కలిసి వైస్‌ ఎంపీపీ సుశీలారాణి, ఎంపీటీసీ ఫిరోజ్‌భాను జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌: మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్‌ అనీల్‌కుమార్‌, ఎంపీపీ పద్మ, ఎంపీడీవో షకీలాబేగం , ఎస్‌ఐ శివ, ఎంఈఓ మల్లికార్జున, విద్యుత్‌ ఏఈ లక్ష్మిరెడ్డి, ఏవో సాయికుమార్‌, డాక్టర్‌ శ్రీలక్ష్మి జెండా ఎగురవేశారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు అందించారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో స్వాంతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ భవాని, తహసీల్దార్‌ బ్రహ్మయ్య , పీహెచ్‌సీ వైద్యుడు రమేష్‌, స్టేషన్‌లో సునీత పాల్గొన్నారు. ఎంజేబీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. బెస్తరపల్లి ఉన్నతపాఠశాలలో గతేడాది టెన్త్‌ ప్రతిభ చూపిన విద్యార్థులకు 1989–90 బ్యాచ్‌ విద్యార్థులు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.వెయ్యి నగదు అందజేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రాధాస్వామి, వాల్మీకి ఫెడరేషన్‌ డైరెక్టర్‌ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, మండల సచివాలయ కన్వీనర్‌ ఈ.రాము పాఠశాల కమిటీ చైర్మన్లు వరలక్ష్మి,శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ నయాజ్‌ అహ్మద్‌, సింగిల్‌ విండో కార్యాలయంలో రాష్ట్ర జానపద,సృజనాత్మక అకాడమీ డైరెక్టర్‌ బాబురెడ్డి, జెడ్పీహైస్కూల్‌లో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు,మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ తిమ్మరాజమ్మ జాతీయజెండా ఆవిష్కరించారు. సచివాలయంలో సర్పంచ్‌ పద్మావతమ్మ, సెబ్‌ పోలీసు స్టేషన్‌లో సీఐ మొహిద్దీన్‌బాషా, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ రాజేష్‌ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రాయదుర్గంటౌన్‌: పట్టణంలోని కణేకల్లు రోడ్డులోని జామియా మహమ్మదీయ అరబిక్‌ కళాశాలలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌ అమీర్‌ హమ్జ, ప్రిన్సిపాల్‌ అస్రఫ్‌ఫైజీతో కలిసి విప్‌ కాపు రామచంద్రారెడ్డి హాజరై జెండా ఎగురవేశారు.వైఎస్సార్‌ సీపీ పట్టణ కన్వీనర్‌ ముస్తాక్‌, వార్డు ఇన్‌చార్జ్‌ గోరంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండ: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేజిస్ట్రేట్‌ మంజుల



ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న జోనల్‌ చైర్మన్‌ ప్రణయ్‌రెడ్డి



విడపనకల్లు: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు



కంబదూరు: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న సర్పంచ్‌ పద్మావతమ్మ తదితరులు



బ్రహ్మసముద్రం : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి



కణేకల్లు తహసీల్దార్‌ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



గుమ్మఘట్ట ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భవాని

భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా జగన్‌ పాలన

- రాష్ట్ర ప్రభుత్వ విప్‌ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా సీఎం జగన్‌ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్‌ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌, అరబిక్‌ నేషనల్‌ కళాశాల, ఎంపీడీఓ, మున్సిపల్‌ కార్యాలయాల వద్ద బోజరాజ్‌ నాయక్‌, విద్యావతి, పొరాళ్ల శిల్ప, కమిషనర్‌ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మున్సిపల్‌ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప, రెడ్‌క్రాస్‌ సంస్థ జిల్లా చైర్మన్‌ కాపు భారతితో కలసి విప్‌ కాపు మాట్లాడారు. సచివాలయాలు, ఆర్‌బీకే, వెల్‌నెస్‌ కేంద్రాలు, వలంటీర్‌ వ్యవస్థతో మార్పులు చూస్తున్నామన్నారు.

'సమరయోధుల స్ఫూర్తికి విరుద్ధం'

టీడీపీ హయాంలో భారత రాజ్యాంగం, స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిందని విప్‌ కాపు విమర్శించారు. ఐదేళ్లు దోపిడీకే పెద్దపీట వేశారన్నారు. బ్రిటీష్‌ వాళ్లపై పోరాడి స్వాతంత్య్రం తెచ్చుకుంటే దేశాన్ని సంరక్షించే పోలీసులపై దాడులు చేస్తున్న తీరు దుర్మార్గమన్నారు. సమరయోధుల కుటుంబ సభ్యులను విప్‌ కాపు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్‌ ముస్తాక్‌, వైస్‌ చైర్మెన్లు శ్రీనివాస్‌ యాదవ్‌, వలీబాషా, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, గుమ్మఘట్ట, రాయదుర్గం జెడ్పీటీసీలు పీఎస్‌ మహేష్‌, హొన్నే మల్లికార్జున, అధికారులు, మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఈ- ఆటోలను ప్రారంభిస్తున్న విప్‌ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గాన్ని ఆదర్శంగా నిలుపుదాం

రాయదుర్గం: కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రానిక్‌ ఈ- ఆటోలను సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తెచ్చారని, తద్వారా స్వచ్ఛతలో 'రాయదుర్గం' ను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపేలా కృషి చేద్దామని విప్‌ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇంటింటా చెత్త సేకరణలో భాగంగా పట్టణానికి కేటాయించిన తొమ్మిది ఈ-ఆటోలను మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, రెడ్‌క్రాస్‌ సంస్థ జిల్లా చైర్మన్‌ కాపు భారతి, మున్సిపల్‌ కమిషనర్‌ దివాకర్‌రెడ్డి, వైస్‌ చైర్మన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్‌, పలు వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, మెప్మా మహిళలతో కలిసి స్థానిక మున్సిపల్‌ కార్యాలయం నుంచి వినాయక సర్కిల్‌ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్‌ బృందం, అధికారులు, మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కూడేరు: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ నారాయణరెడ్డి తదితరులు



కళ్యాణదుర్గం: జెండా వందనం చేస్తున్న చైర్‌ పర్సన్‌ తిమ్మరాజమ్మ, ఎంపీపీ మారుతమ్మ



బెళుగుప్ప: జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థుల ర్యాలీ



వజ్రకరూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమావత్‌దేవి



బొమ్మనహాళ్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్‌ శ్రీనివాసులు

రేపు గడప గడపకూ మన ప్రభుత్వం

గుమ్మఘట్ట: మండలంలోని కేపీదొడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ నరసింహమూర్తి, కేపీ దొడ్డి సర్పంచ్‌ రమేష్‌ తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రభుత్వ విప్‌ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

సంక్షిప్త సమాచారం

పంట నమోదు చేయించుకోండి

బొమ్మనహాళ్‌: ఈ ఏడాది ఖరీఫ్‌ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈ-క్రాప్‌ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ సాయికుమార్‌ తెలిపారు. మంగళవారం బొమ్మనహాళ్‌ పరిసరాలోని పొలాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ క్రాప్‌ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రాయితీలు, పంటల బీమా, పంట నష్ట పరిహారం వర్తిస్తాయన్నారు.

ఏపీటీఎఫ్‌ నూతన కార్యవర్గం ఎన్నిక

కణేకల్లు: కణేకల్లులోని హిందూ బాలుర స్కూల్‌లో మంగళవారం జరిగిన ఏపీటీఎఫ్‌ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీటీఎఫ్‌ నూతన అధ్యక్షుడిగా అస్లాం, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాధ, నాగభూషణ, టీ రామాంజనేయులు, గౌస్‌, సహాయ కార్యదర్శులుగా రామాంజనమ్మ, శ్రీనివాసరావు, బీ వెంకటేశులు, నాగరాజు, ప్రవీణ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ.శేషారెడ్డి తెలిపారు.

ఎస్‌ఐ తిప్పయ్యకు సన్మానం

విడపనకల్లు: విడపనకల్లు నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన తిప్పయ్యను మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, పేరెంట్స్‌ కమిటీ చైర్మన్‌ కురబ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ బీమా తక్షణ సాయం అందజేత

కళ్యాణదుర్గం: వడ్డే కాలనీ సచివాలయ పరిధిలో తలారి రాఘవేంద్ర (33) అనే వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 14వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌ లక్ష్మన్న, నాయకులు ఉమాపతి, గణేష్‌, వార్డు వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ బసవరాజు, వలంటీర్‌ బాబులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వైఎస్సార్‌ బీమా కింద తక్షణ సాయం రూ.10 వేలును మృతుని భార్య జయలక్ష్మికి అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కళ్యాణదుర్గం రూరల్‌: మల్లికార్జునపల్లి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. మల్లికార్జునపల్లికి చెందిన కుమార్‌ తన కుమారుడు మంజునాథ్‌తో కలిసి ఉదయం బైక్‌పై కళ్యాణదుర్గంలో పని ముగించుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడ్డారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన కుమార్‌ను కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ జెడ్పీ సెంట్రల్‌ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా 2022–23 విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఫిజికల్‌ సైన్స్‌ స్కూల్‌ అసిస్టెంట్‌ సుమిత్రదేవి విద్యార్థి శీనకు రూ.2 వేలు, హర్షవర్ధన్‌కు రూ.1500, 3వ స్థానంలో నిలిచిన కార్తీక్‌ కు రూ.వెయ్యి నగదు అందించారు.

రూ.5 లక్షలతో డ్రైనేజీ పనులు

కూడేరు: గడప గడపకూ మన ప్రభుత్వం కింద మంజూరైన రూ.5 లక్షల నిధులతో మండల పరిధిలోని జల్లిపల్లిలో డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచు ఉమామహేశ్వరి మంగళవారం పనులు ప్రారంభించారు. గ్రామంలోని ఓబుళపతి ఇంటి నుంచి హుస్సేన్‌ పీరా ఇంటి వరకు డ్రైనేజీని నిర్మించనున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పండ్లు, బ్రెడ్డు పంపిణీ

రాయదుర్గంటౌన్‌: స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్‌ ఆఫ్‌ రాయదుర్గం సిటిజన్స్‌ ఆధ్వర్యంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్డు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యుడు ఉమామహేశ్వర్‌, లయన్స్‌ క్లబ్‌ శాఖ అధ్యక్షుడు అంభోజీరావు, కార్యదర్శి అశోక్‌కుమార్‌, కోశాధికారి సత్యనారాయణ, శంకర్‌బాబు, పొరాళ్ల ధనార్జున, రేకులకుంట సత్యనారాయణ ఉమామహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలో మంగళవారం గ్రామానికి చెందిన షేక్‌ హుస్సేన్‌సాబ్‌ అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడింది. మంగళవారం పొలంలో మేతకోసం వెళ్లిన ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్‌ వద్ద విద్యుదాఘాతానికి గురైంది. రూ.50 వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయారు.

వేగంగా విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ పనులు

కూడేరు: కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం – పి.నారాయణపురం మధ్య విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ నెలాఖరులో ప్రారంభించే అవకాశాలున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ గౌస్‌ తెలిపారు. సుమారు రూ.రూ.3.5 కోట్ల నిధులతో సబ్‌స్టేషన్‌ నిర్మాణం జరుగుతోందన్నారు. స్టేషన్‌ ప్రారంభమైతే తిమ్మాపురం, కరుట్లపల్లి, పి.నారాయణపురం, జయపురం , చోళసముద్రం గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌ సరఫరా జరుగుతుందన్నారు.

ఆర్థికసాయం అభినందనీయం

బొమ్మనహాళ్‌: పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని సర్పంచ్‌ వన్నల్లి రామాంజనేయులు, ఎంపీటీసీలు మనోహర్‌శెట్టి, రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని దర్గాహొన్నూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యాజ్యోతి పథకం కింద కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 22,500 స్కాలర్‌ షిప్‌ అందించారు. బ్యాంకు మేనేజర్‌ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కెనరా విద్యాజ్యోతి పథకం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్‌ ఆఫీసర్‌ హరినాథ్‌, అసిస్టెంట్‌ మేనేజర్‌ నాగరాజు, కోఆప్షన్‌మెంబరు మాబుసాబ్‌, ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్‌ పాల్గొన్నారు.